ఆంధ్రప్రభ

వేదాసాహిత్య విజ్ఞాన పత్రిక

ప్రపంచభాషల వర్గీకరణము

శ్రీ ద్యా. నా. శాస్త్రి

ప్రపంచంలోఉన్న భాషలన్నిటినీ ముఖ్యంగా పది తరగతులుగవిభజించారు. భాషావిద్వాంసుల్ని బట్టి భాషా శాస్త్రజ్ఞులు చేసిన విభజన ఇది. ఇట్లా విభజించిన ఒక్కొక్క తరగతిని భాషాశాస్త్ర పరిభాషలో 'కుటుంబం' అంటారు. ఎల్లాగంటే కుటుంబ సభ్యులంతా సంబంధబాంధవ్యాల్ని కలిగి ఉంటారో, అట్లాగే ఒకే కుటుంబంలోని భాషలు గానీ వాటి యొక్క నిర్మాణంలో సంబంధ బాంధవ్యాల్ని కలిగి వుంటాయి. ఈ విధంగా ప్రపంచంలోని భాషల్ని మొత్తం పది భాషా కుటుంబాలుగా వర్గీకరించారు. అవి ఇవి :

1. ఇండో యూరోపియన్ భాషా కుటుంబం.
2. హెమిటో — సెమిటిక్ భాషా కుటుంబం.
3. యూరాల్ — అల్టాయిక్ భాషా కుటుంబం.
4. సినో — టిబెటన్ భాషాకుటుంబం.
5. మలయో పాలినేషియన్ భాషా కుటుంబం.
6. జపానీస్ భాషా కుటుంబం.
7. ద్రావిడ భాషా కుటుంబం.
8. బంతూ — హాటెన్‌టాట్ భాషా కుటుంబం.
9. అమెరికన్ — ఇండియన్ భాషా కుటుంబం.
10 బాస్క్ భాషా కుటుంబం.

కుటుంబంలో ఏ భాషకుంటే (ప్రాచీనత, ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఉందో ఆ భాషనే ఆకుటుంబానికి పెట్టడం సామాన్యం. పైన చెప్పిన పదికుటుంబాల్లోకీ సాంఘిక ప్రాధాన్యం గలది, ప్రాముఖ్యం గలది పైగా భాషా శాస్త్రవేత్తల్ని విశేషంగా ఆకర్షించినది ఇండో — యూరోపియన్ భాషా కుటుంబమే. ఈ కుటుంబాల్ని గురించి రేఖామాత్రంగా వివరిస్తాను :

ఇండో-యూరోపియన్

ఈ కుటుంబంలో ప్రధానమైన శాఖలు ఎనిమిది వున్నాయి అవి : (అ) జెర్మానిక్ : ఇందులో ఇంగ్లీషు, ఫ్రిషియన్, డచ్ జెర్మన్, స్కాండనేవియన్ భాషలు ముఖ్యమైనవి నెదర్‌లాండ్స్ సముద్ర ప్రాంతంలోనూ, జెర్మనీలోనూ ఫ్రిషియన్ అనబడే భాష వాడుకలో ఉంది. దక్షిణాఫ్రికాలో వ్యవహారింపబడే 'ఆఫ్రికన్' భాషకూడా ఈ శాఖకే చెందుతుంది. స్కాండినేవియా ప్రాంతంలో వాడబడే డేనిష్, స్వీడిష్ భాషలూ ఈ కుటుంబంలోనివే.

(ఆ) కెల్టిక్ : బ్రిటన్, వెల్స్, ఐరిష్, స్కాట్స్ మొదలైన భాషలు ఈశాఖలోనివి. ప్రాచ్యులోనూ, పశ్చిమ ప్రాంతాల్లోనూ ఈ భాషా వ్యవహారంలోవుంది. ఫ్రెంచిలోనూ, ఇంగ్లీషుతోనూ కలవక ఈ భాషలు వ్యవహారం నుంచి మెల్లగా తప్పుకుంటున్నాయి..

(ఇ) రోమాన్స్ : లిపి పుట్టిన పోర్చుగీస్, స్పానిష్, ఫ్రెంచి, ఇటాలియన్, రుమేనియన్ అనే ఆయిదు భాషలు రోమాన్స్ శాఖలోనివి. రుమేనియా దేశపు అధికార భాషే రుమేనియన్. ఆధునిక రోమాన్స్ భాషలన్నిటికీ అతి ప్రాచీనమైన లాటిన్ భాషే మాతృకగా ఉంది.

(ఈ) స్లావిక్ : తూర్పు యూరోపియాలోని అధిక భాగంలో ఈశాఖ వ్యవహృతం అవుతోంది. రష్యాలో సగంమంది ఈ శాఖలోని ప్రధాన భాష అయిన రష్యన్ భాషనే వాడతారు. పోలిష్, చెక్ భాషలు గూడా ఇందులోనే.

(ఉ) అల్బేనియన్, ఆర్మేనియన్, లాటినియన్ మొదలైన భాషలున్నీ బాల్టిక్, ఆల్బేనియన్, ఆర్మేనియన్ అనబడే శాఖలక్రిందికివస్తాయి.

(ఊ) గ్రీక్ : ఆధునికమైన గ్రీక్ భాషతో పాటు, పురాతనమైన గ్రీకు రూపాలు గూడా ఈ శాఖలోకి చెందుతాయి.

(ఎ) ఇరానియన్ : టర్కీ పర్వత ప్రాంతాల్లోనూ, ఇరాక్‌లోనూ వాడబడే కుర్దిష్ భాషా, ఇరాన్‌లోనూ, ఇండియా పాకిస్తాన్ లోనూ వాడబడే పెర్షియన్ భాషా, ఆఫ్ఘనిస్తాన్ భాషా, బెలూచిస్తాన్‌లో వాడబడే తేలూచి ఇరానియన్ శాఖలోనివి. ఈ శాఖలో ఆరో శతాబ్దం లోనూ, టర్కీ, మంగోలియా, ఆసియాలో కొన్ని ప్రాంతాలలోనూ వాడుకలో ఉన్నాయి. హంగేరియన్, టర్కిష్, మంగోలియన్, మంచు, తుంగూస్, యుజుబెగ్ మొదలైన భాషలీ కుటుంబంలోనివే.

సినో — టిబెటన్

పశ్చిమానియాలో ఈ కుటుంబం ప్రచుర వ్యవహారంలో ఉంది. ఇందులో టిబెటు — బర్మన్, థైస్ అనే రెండు శాఖలున్నాయి. టిబెట్‌లోనూ, ఇతర పశ్చిమ ప్రాంతాల్లోనూ వాడబడే టిబెటన్ భాషా, బర్మాలోని బర్మీస్ భాషా, నాగా ప్రాంతంలోని భాషలూ టిబెట్ - బర్మన్ శాఖకి చెందుతాయి. చైనా భాషలు రెండోశాఖకి చెందుతాయి. ఈచైనా భాషల్లో ఉత్తర చైనా భాగంలో వాడబడే 'మండారిన్' భాషే ఎక్కువగా వాడుకలో ఉంది. ఈ భాష మిగిలిన మాండరిన్‌భాషల్ని తోసేసి మరీ కాస్త స్థానాన్ని పెంచుకుంటోంది.

మలయో —పాలినేషియాన్

ఇండో యూరోపియన్ భాషా కుటుంబం తర్వాత ఈ కుటుంబం భౌగోళికంగా బాగా వ్యాప్తి కెక్కింది. పసిఫిక్ దీవులలోని మడగాస్కర్ దాకా ఇది వాడుకలో ఉంది. దీంట్లో పశ్చిమ ప్రాంతం, తూర్పు ప్రాంతం అని రెండు శాఖలున్నాయి. సుమత్రా, ఇండోనేషియా, జవా మొదలైన తూర్పు ఇండోనేషియా ప్రాంతంలోనూ, మలయా ప్రాంతంలోనూ వాడుకలో ఉన్నాయి. వీటికి ప్రాచీనమైన, గొప్ప సాహిత్యం కూడా ఉంది. బెలూచిస్థాన్‌లో వాడబడే బ్రాహూయీ భాష ఈకుటుంబంలోనిదే. మధ్య భారతదేశంలోని కొండ ప్రాంతాల్లోనూ, దక్షిణ భారతదేశంలోని ఎడిస్సా ప్రాంతాల్లోనూ గిరిజనులు వాడుతున్న గోండీ, కురుక్, కులు, మాలక్తి, గదబ మొదలైన భాషలు కూడా ఇందులోవే. వీటికి లిపిగాని, సాహిత్యం గాని లేవు. భాషాశాస్త్రం ఆవిర్భవించాకే వాళ్ల భాషని గ్రంథస్థం చెయ్య గలుగుతున్నారు. (ద్రావిడ భాషలు మొత్తం ఇందులోనివి కావు.)

బంతూ — హాటెన్‌టాట్

'బంతూ' అనబడే శాఖలకి మాండలికాలెక్కువ. పశ్చిమాఫ్రికా, బెల్జియన్ కాంగో అందు వాడబడే స్వాహిలీభాష, యుగాండాలోని గాండా లేక లుగాండా భాష ఈ 'బంతూ' శాఖలోని ముఖ్యమైన భాషలు. హాటెన్‌టాట్ భాష దక్షిణాఫ్రికాలో వాడుక.

అమెరికన్ — ఇండియన్

ఈ కుటుంబంలో చెప్పుకోతగ్గ భాషలున్నాయి. మధ్య అమెరికా ప్రాంతంలో ఇండియన్ భాషలు బాగా వాడుకలో ఉన్నాయి. యుకాటెక్, జపోటెక్, ఇషోటబేక్ మొదలైనవి ఇందులోని భాషలు.

బాస్క్

స్పెయిన్‌లోనూ, ఫ్రాన్సులోని పశ్చిమ కొండశిఖరాల్లోనూ స్వల్పంగా బాస్క్ అనబడే భాష వాడబడుతోంది. ఈ భాష ఎక్కడి నిర్మాణం పైకి చెప్పిన రూపాలు కుటుంబాల్లోని ఏ భాషకీ పోలికలేదు. అందువల్ల దీన్ని ప్రత్యేకంగా ఒక కుటుంబం క్రింద చేర్చవలసి వచ్చింది.

(హెచ్. ఎ. గ్లేసన్ రాసిన వ్యాసంఆధారంగా)

కులపతి శ్రీ చేబ్రోలు సుబ్రహ్మణ్యశర్మ

శ్రీ నూతలపాటి గంగాధరం



శర్మగారు స్నేహపాత్రులు, సౌజన్యశీలురు. ఇవ్వాళటి ఎంతో మిత్రత్వంలాగానే భావిస్తారు. పదేళ్ల కుర్రాడిని కూడా సూర్రాయుడినాగే భావించి అభిభాషిస్తారు. దూరానికి ఎంత గంభీర మూర్తులో, సరిపడు చెలిమి అంత సరస సుహృదయులు. వారిలో సంభాషణకు దిగితే శాంతం ఆగిపోతుంది. వారి మాటలు ఎంతటి వారినైనా మంత్రముగ్ధుల్ని చేస్తాయి. మూడు దశాబ్దాలకు పైగా తెలుగు ప్రాచ్య కళాశాలలో బోధనావృత్తి నవలంబించి అనుభవం గడించిన వీరివి నేటి విద్యార్థుల ప్రవృత్తిని గురించి ప్రశ్నిస్తే — 'నేటి కుర్రకారుకి చదువు — వేరు కొప్పరమేమిటి? పనే వారి దగ్గర రదువుకుంటున్నారు. అంటారు. పవ్వుతూ. శర్మగారు నిత్య విద్యార్థులు. ఇంతవాలం తిరుపతి ప్రాచ్య కళాశాలలో ఆంధ్ర శాఖ కధ్యక్షులుగాగూడా, ఇప్పుడు కళాశాలకే (తాత్కాలిక) అధ్యక్షులుగాగూడా ఉంటున్నారు. వారు గుణ సంపన్నులు. ఎందులోనూ గుణాన్ని చూడటం వారికి ఉగ్గుతో పట్టిన గుణం. ఎంతటి దుష్టుణ్ణి గురించి అభిప్రాయం వుడిగిన 'వాడిలో ఈ మంచిగుణం కూడా ఉందని అంటారు. ఉన్న గుణాన్ని ఎవరు కాదనగలరు?

శర్మగారి దృక్పథం విశాలమైనది. వాళ్ళికి వెంత గౌరవిస్తారో, వాగనుశాసనుణ్ణి అంత అభిమానిస్తారు. (శ్రీనాథుణ్ణి పట్టినంత ప్రీతితోనే (శ్రీనివాసదీక్షితులు. సంస్కృతం పదివేలమంది